

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 17, జూలై 2024 పేజీలు: 04

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 16:

**పట్టణ కేంద్రంలోని స్థానిక** లయన్స్ క్లబ్ ఆవరణలో మదర్ థెరిస్సా పరస్పర సహకార పరపతి సంఘం మార్కెటింగ్ మండల సమాఖ్య పరపతి సంఘం ఆధ్వర్యంలో సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి అనూష అధ్యక్షతన 15వ వార్షిక మహాసభ జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హను మాండ్ల యశస్విని రెడ్డి స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ అబ్దుల్ రహీమున్, ఎంపీడీవో సైలార్ షేక్ జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య హాజ రయ్యారు.. వచ్చిన మహిళ సంఘాల ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ.. నేను చార్జ్ తీసుకోకముందు 700 కోట్ల రుణాలు ఉండ గా నేను చార్జ్ తీసుకున్న తర్వాత వెయ్యి 77 సంఘాలకు గాను 678 సంఘాలకు 10 750కోట్ల రుణాలకు పెరిగాయన్నారు. బ్యాం కు ద్వారా 874కోట్లు అయితే 37 గ్రూపు లకు 15నుంచి 20లక్షలు లోన్లు ఇచ్చామని ఇంకా మిగతా 2లో..



# నేడే మార్కెట్ చైర్మన్ పీఠానికి ప్రమాణ స్వీకారం

### బాధ్యతలు చేపట్టనున్న బండారు శ్రీనివాసగౌడ్

- వాతావరణం అనుకూలిస్తే 10వేల మంది లేదంటే 5వేల మంది రైతులతో ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు
- మాట నిలుపుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.శ్రీనివాస గౌడ్ బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా అధికారికంగా మిగతా 2లో..





# మన ఊరు పల్లె బాట

- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



వివరాలు 04లో..









# మహిళలని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

20లక్షల వరకు లోన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 14 గ్రూపులు మొండి బకాయిలు ఉన్నాయని అందులో చనిపోయిన వారు, ఊరు విడిచి వెళ్లిపోయిన వారు ఉన్నారన్నారు. అనంతరం వారు ఏప్రిల్ నెల నుండి జూన్ వరకు 200 సంఘాలకు రిలీజ్ అయిన 20 కోట్ల రుణాల చెక్కును ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేత ఆవిష్కరించారు. స్వయం సిద్ధ ప్రాజెక్టు ఉందని ముందుకు వచ్చిన మహిళా సంఘాలకు ఎటువంటి గ్యారెంటీ లేకుండా 5 లక్షల రూపాయల రుణం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆడవారికి ఇచ్చే లోన్లు మాత్రమే కుటుంబంలో చేరుతాయని, మగవారికి ఇచ్చే లోన్లు కుటుంబంలోకి చేరవని అన్నారు. బిజినెస్ ముందుకు వచ్చిన మహిళలకు కానీ వారి సపోర్టుతో వచ్చిన భర్తలకు గాని, పిల్లలకు గాని లోన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు మహిళలు స్వయం శక్తితో తమ కాళ్లపై తాము ఆర్థికంగా స్థిరపడేందుకు ముందుకు వచ్చిన వారికి వారు తయారుచేసిన పదార్థాలను ఎక్కడో అమ్మకుండా మీ ప్రాంతంలో మీ సమీపంలో క్యాంటీన్ పెట్టేందుకు కాల్స్ నిర్వహించేందుకు మహిళలకు ట్రైనింగ్ ఇస్తామన్నారు. అంతేకాకుండా కోళ్ల ఫామ్స్,కారం పసుపు, నూనే మిల్లులు, పెట్టుకోవడానికి 35 శాతం సబ్సిడీతో మహిళా సంఘాలకు లోన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ సౌకర్యం కూడా ఉందని యాక్సిడెంట్ డెత్ లకు గాను 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభిస్తుందని అన్నారు..అనంతరం జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వం 50 వేల మందికి ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా లోన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని అందుకుగాను మండలం నుండి ప్రపోజల్స్ పంపించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,వారు ఆర్థికంగా స్థిరపడేందుకు సహాయ సహకారాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ మహిళ శక్తి అనే కార్యక్రమాన్ని తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోని మహిళలందరినీ ధనవంతులుగా చేసేందుకు కృతనిశ్చేంత ఉన్నారని తధానుగుణంగా నియోజకవర్గంలోని మహిళలు అందరి ఆర్థిక అభివృద్ధికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నన్ను సంప్రదించవచ్చు అని తెలిపారు.అనంతరం మదర్ థెరిస్సా సంఘాలవారు మండలంలో ఐదు క్లస్టర్లు ఉండగా ఒక్కో క్లస్టర్ నుండి ఐదు క్లస్టర్ల కు మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు బెస్ట్ అవార్డును ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేత ప్రోత్సాహక షీల్డ్ లను ఇప్పించారు. ఈ బెస్ట్ అవార్డు ఎమ్మెల్యే చేత తీసుకున్న వారిలో ప్రగతి వివో వెలికట్ట తేజస్వి విఓ వెంకటాపురం,మార్గదర్శి వివో చీకటాయపాలెం వెన్నెల వివో గుర్తూరు, శ్రీ లక్ష్మీ వివో కంటయపాలేం క్లస్టర్లు ఉన్నారు. అంతేకాకుండా మహిళా సంఘాలు తయారు చేయించిన ఐదవ తరగతి పిల్లలకు దుస్తులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేత అంగన్వాడీ టీచర్లకు ఇప్పించారు. అంతేకాకుండా అన్నారం రోడ్డులో గల వెలుగు భవనం 25 సంవత్సరాలు క్రితం నిర్మించినది కావడంతో శిథిలావస్థకు చేరుకుందని వాటర్ సింక్ అవుతుందని టాయిలెట్ నిర్మాణం లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని భవన నిర్మాణానికి టాయిలెట్ల నిర్మాణం కొరకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కోరగా ఒకసారి ఆ భవనానికి విజిట్ చేస్తానని అనంతరం నిధులు మంజూరు చేసే విధంగా మీ సమస్యలు తీర్చేందుకు నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, కక్కర్ల సహదేవ్, ప్రజా ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ పీఠానికి నేడే ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి..)

బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం చిట్యాల నూతన మార్కెట్ యార్డులో వాతావరణం అనుకూలిస్తే 10 వేలు లేదంటే 5 మంది రైతులకు తగ్గకుండా విస్తృతంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అధ్యక్షతన జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిలు హాజరయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల తర్వాత తొలి నామినేటెడ్ పదవిని భర్తీ చేయడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో, నాయకుల్లో నూతనోత్తేజం నింపేందుకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని లాంఛనంగా నిర్వహించేందుకు సంకల్పించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా, నాయకుడిగా, మృదు స్వభావిగా ముద్రపడిన శ్రీనివాస గౌడ్ గతంలో మార్కెట్ చైర్మన్ చేసిన అనుభవం ఉండటంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఆయనకు చైర్మన్ పీఠాన్ని మరోసారి కట్టబెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే మార్కెట్ చైర్మన్ గా శ్రీనివాస గౌడ్ ను నియమిస్తారని ప్రచారం జరగడంతో పాటుగా అందుకు తగ్గట్టుగానే ఎమ్మెల్యే మేఘా రెడ్డి సైతం ఆయనకు మాటిచ్చారు. ఆ తర్వాత చోటు చేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొందరి సూచనల మేరకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి శ్రీనివాస గౌడ్ పేరును మార్చుతారనే ఊహాగానాలు వెలువడినప్పటికీ మునిసిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అందరి అభిప్రాయాలకు భిన్నంగా వ్యవహరించడంతో పురపాలికలోని కొందరు కౌన్సిలర్లలో, ప్రజా రాజకీయ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉత్పన్నమైంది. ఈ దశలో ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా సమర్థుడికే పట్టం కట్టాలనే ఉద్దేశంతో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఇచ్చిన హామీ మేరకు మేఘారెడ్డి వెనక్కి తగ్గలేదని తెలుస్తోంది. ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గంలో కొంత నాయకుల మధ్య ఆగాధం ఉన్నప్పటికీ శ్రీనివాస గౌడ్ చైర్మన్ గా నియామక ఉత్తర్వులు వెలువడడంతో కాంగ్రెస్ లో సమన్వయం మొదలైందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# ట్రాఫిక్ నియంత్రణ పై ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌కి వినతి పత్రం

**మిర్యాలగూడ జులై 16 / నేటి ఫోకస్ న్యూస్**

మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్.ఐ బండి మోహన్ కి వినతి పత్రం బీసీ సంగం ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మన మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య ఉన్నది. ముఖ్యంగా గణేష్ మార్కెట్ పెద్ద బజార్, డాక్టర్స్ కాలనీ, కూరగాయల మార్కెట్ ముందు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ సమస్య ఉన్నది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కి ఇట్టి విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పెద్ద బజారు, రాఘవ థియేటర్ దగ్గర మరియు కుండల బజారులో రెండు రోజులు మాత్రమే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. మరల యధావిధిగా ట్రాఫిక్ మారి పోయింది డాక్టర్స్ కాలనీలో చిన్న అంబులెన్స్ కూడా పట్టక పోలేని పరిస్థితులు ఉన్నాయి. ద్విచక్ర వాహన దారులు హాస్పిటల్ ముందు కాకుండా రోడ్డుపై పార్కింగ్ చేయుచున్నారు. చాలామంది ప్రజలు రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద బస్సు ఆగితే దాని వెనకాల వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య మరియు ట్రాఫిక్ జామ్ అవుతుంది, అదేవిధంగా రైతు బజార్ ముందర సాయంత్రం




విపరీతమైన ట్రాఫిక్ తో వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది, రోడ్డుమీద తోపుడు బండ్లు రాకుండా చూడాలని విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం కన్వీనర్ చేగొండి మురళీ మోహన్, జిల్లా కార్యదర్శి బంటు కవిత, మిర్యాలగూడ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు, చిలుకల మురళీ యాదవ్, సురేష్ యాదవ్ కిరణ్, బీరప్ప, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఇద్దరు వ్యక్తులు మృతి

**మాడుగులపల్లి జూలై 16 / నేటి ఫోకస్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్టు మాడుగులపల్లి ఎస్సై శోభన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండల కేంద్రానికి చెందిన మల్లికంటి రాములు, త్రిపురారం మండలం గుంటీపల్లి అన్నారం గ్రామానికి చెందిన మల్లికంటి శ్రీను లు 11 వ తారీకు గురువారం వేములపల్లి లో తమ బంధువు చనిపోవడంతో అక్కడికి వెళ్లి తిరిగి మాడుగులపల్లి వైపు టీవీఎస్ వాహనంపై వెళ్తుండగా కుక్కడం గ్రామ శివారులో సాయంత్రం ఐదు గంటల సమయంలో వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో వారిద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మల్లికంటి శ్రీను ఆదివారం తెల్లవారుజామున మరణించగా మల్లికంటి రాములు అదే రోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో చికిత్స పొందుతూ మరణించారు. మల్లికంటి శ్రీను భార్య పార్వతమ్మ ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని ఎస్సై శోభన్ బాబు తెలిపారు.

## నాణ్యత ప్రమాణాలతో ఆహార ఉత్పత్తులు తయారు చేయాలి : ఏపీడీ జయశ్రీ

**పెద్దవంగర :( ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ) జూలై 16**



నాణ్యత ప్రమాణాలతో ఆహార ఉత్పత్తులు తయారు చేయాలని ఏపీడీ జయశ్రీ మహిళలకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో చిరుదాన్యనాలతో తయారు చేసే ఆహార ఉత్పత్తుల కేంద్రాన్ని ఆమె సందర్శించి, తినుబండారాల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ మహిళా శక్తిలో భాగంగా సభ్యులందరికీ బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్ లోన్స్ ఇప్పించాలని సిఏలకు సూచించారు. పరిశుభ్రతతో కూడిన నాణ్యత ప్రమాణాలతో ఆహార ఉత్పత్తులు తయారు చేసి, ఆ ఉత్పత్తులను ప్రసార మాధ్యమాలలో సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ లలో పెట్టి ఆర్డర్స్ ఎక్కువ పెంచుకొని ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నళినినారాయణ,చంద్రశేఖర్, ఏపీఎం రమణాచారి, సీసీలు సుధాకర్,పద్మమ్మ,సుజాత,మహిళలు ఝాన్సీ, కీర్తన, రమ, సునీత,రమాదేవి,శోభ పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలి



### లోతట్టు ప్రాంతాలపై ఎప్పటికప్పుడు నిఘా

### కంటోన్మెంట్ బోర్డు సీఈవో, అధికారులతో రెండు గంటలపాటు సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 16:**

వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, సీఈవో మధుకర్ నాయక్, ఇంజనీర్లతో, శానిటైజర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ 2 గంటలపాటు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఆర్మీ వాళ్ళు సర్వీస్ చార్జీలు ఇవ్వడం లేదని దానిపైన ఏ విధంగా ముందుకు వెళ్లాలని చర్చించారు. కంటోన్మెంట్ బోర్డు ఇప్పటివరకు ఏం పనులను పూర్తి చేశారు. ఇంకా ఎలాంటి పనులు పెండింగ్ లో ఉన్నాయని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2వ వార్డు, 6వ వార్డులలో వర్షం వస్తే రోడ్లన్నీ జలమయమవుతాయని అలాంటి ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చర్చించారు. అదే విధంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్, స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు స్థలం సేకరణ గురించి, చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్లు, శానిటేషన్ విభాగం అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్రీనాథ్ యాదవ్, నాగేష్, తేజ్ పాల్, సదానంద గౌడ్, బాబు రావు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో యువకుడి మృతి

### -ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన తోకలి తిరుపతయ్య (40) అనే యువకుడు డెంగ్యూ జ్వరంతో మృత్యువాత పడ్డాడు. మూడు రోజుల క్రితం స్వల్ప అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించగా డెంగ్యూ పాజిటివ్ తేలి ప్లేట్లెట్స్ పడిపోవడంతో ఆయన పరిస్థితి విషమించింది. దీంతో వెంటనే మహబూబ్నగర్ ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి విషమంగా ఉందని హైదరాబాద్ కు రెఫర్ చేశారు. హైదరాబాద్ లోని వెల్నెస్ ఆసుపత్రిలో ఒకరోజు చికిత్స చేసి సుమారు లక్ష రూపాయలు దోచేశారు. అయినప్పటికీ ఏమాత్రం ఆయన ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబీకులు వెంటనే గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు. అడ్మిట్ చేసిన కొద్ది గంటల్లోనే ఆయన చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందడంతో తిరుపతయ్య కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి 5 వేలు, ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి మరో ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు.

# మన ఊరు - పల్లె బాట

## పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీరెడ్డి






దేవురుపుల. (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు) జూలై 16

బిమన ఊరు మన ఎమ్మెల్యే పల్లె బాట కార్యక్రమంలో భాగంగా నేడు దేవురుప్పుల మండలం కొలుకొండ గ్రామంలో అధికారులతో కలిసి పర్యటించి ప్రజాల వద్ద నుండి దరకస్థులు స్వీకరించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించి పిల్లలకు అన్ని విధాలా సౌకర్యాలు అందేలా చూడాలని కోరారు, అదేవిదంగా శిథలవస్థలో రోడ్లను సేడ్ కాలువలను అధికారులతో పరిశీలించి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై అరా తీశారు..

బినియోజకవర్గంలోని పలు గ్రామాలలో



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లిపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు మంగళవారం వ ం ం డ ల ం లో ని కొలుకొండ గ్రామంలో అ ది, కా ం ల ం , నాయకులతో, కలిసి గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు



గ్రామానికి చెందిన స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలపడంతో స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు..

ఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధింత శాకాల అధికారులు, స్థానికులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేస్తామన్నారు..

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, యువజన నాయ కులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



# కంటోన్మెంట్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

**ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి.**

**తెలంగాణ ఉద్యమకారుల హక్కుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మూల్యా సంజీవ్ డిమాండ్.**

**రేషన్ కార్డులు, నూతన పెన్షన్స్ వివిధ సమస్యలపై బోర్డు సీఈఓ కు వినతి**

ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 16:

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసిస్తున్న ఎస్సీ




ఎస్టీ బీసీ మైనారిటీ పేదలకు ఇండ్ల పట్టాలతో పాటు ప్రభుత్వ నిధులతో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, కంటోన్మెంట్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి, మూల్య సంజీవ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ... సివిల్, డిఫెన్స్ ఏరియాలో గత కొన్ని ఏండ్లుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, కొత్త పెన్షన్ లను మంజూరు చేయాలని, రేషన్ కార్డులు, వీధి దీపాలు, మంచినీటి సరఫరా, ఆరు సంక్షేమ పథకాలను అమలు చేయాలని, సీఈఓ మధుకర్ నాయక్ కు, సంజీవ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఇండ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు అయ్యేవరకు తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంఘం పేదల పక్షాన ఉద్యమాలు చేస్తామని, మా పోరాటంలో పేద ప్రజలకు ఎవరికీ హాని కలిగిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని ఆయన హెచ్చరించారు. త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.



### కనుల విందుగా కొనసాగుతున్న

# కోటి జప యజ్ఞం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 16

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని చౌకీమట్టం నందు నిర్వహించబడుతున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ, సామూహిక ఇష్టలింగార్చన మహెూత్సవం నాల్గవ రోజు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 శ్రీ శ్రీ శ్రీ డాక్టర్ చంద్రశేఖర శివచార్య మాస్వాములు ధార్మిక సందేశాత్మక మంగళ ఆశీస్సులు అందజేస్తూ లోక కళ్యాణార్థం అందరు కూడా సుఖసంతోషాలతో ఉండేందుకు పచ్చని పంటలతో పల్లెలు విరాజిల్లాలని గొప్ప సంకల్పంతో నిర్వహిస్తున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. అంధకారాన్ని తొలగించే శక్తి గురువుకు ఉంటుంది ఆ గురువు సమక్షంలో శివ పంచాక్షరి జప యజ్ఞం చేయడం ఎంతో అదృష్టమని ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు.

సాయంకాలం ప్రవచనామృత కార్యక్రమంలో శ్రీ శ్రీ మహంత్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్ బర్దిపూర్ గారు మరియు ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి గారు వారి యొక్క ప్రసంగాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం, కోశాధికారి పులు మామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బసవరాజ్, మహిళా గౌరవ సభ్యులు మరియు సమాజం సభ్యులు అర్చక పురోహితులు,భక్తులు పాల్గొని జగద్గురువుల పాదదర్శనం చేసుకుని మహా ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# బాల్యంలో చదువుకున్న పాఠశాలకు నిధులు ఇవ్వండి

**-మరో రాజ ప్రసాదంగా మారుస్తాం.**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదివిన పాఠశాలకు 160 కోట్లతో ప్రతిపాదనలు**

**-సానుకూలంగా స్పందించారని వెల్లడించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాల్యంలో చదువుకున్న వనపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ కు భారీగా నిధులు కేటాయిస్తే మరో రాజప్రసాదంగా మారు స్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని పట్టణ నడిబొడ్డున ఉన్న జెడ్పి హైస్కూల్ ప్రాంగణం వాణిజ్య వ్యాపారా లకు అణువుగా ఉండడంతో ఖాళీ మైదానంలో అధునాతన హంగులతో పాఠశాల భవనాన్ని నిర్మించడంతోపాటు ప్రధాన రహదారి చుట్టూ వాణిజ్య వ్యాపార సముదాయం నిర్మిస్తే పాఠ శాలకు విపరీతమైన ఆదాయం పెరిగి రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మరో రాజ ప్రసాదం నిర్మించవచ్చని అందుకు సుమా రు 160 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు అందజేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధుల మంజూరుకు సానుకూలం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.